# డబ్బులు ఇస్తే డబుల్ బెడ్ రూం మీదే..!





- పేదలు మధ్యతరగతి కుటుంబాలనే టార్గెట్‌గా
- డబుల్ బెడ్ రూమ్ పేరుతో వసూలు- తెలిసిందెవరో తెలిస్తే షాక్
- ఉచిత డబుల్ బెడ్ రూం పేరుతో డబ్బుల్ దందా...!
- దందా షూరూ చేసిన అధికార పార్టీ నాయకులు
- ఇళ్లు లేని పేదవారిని టార్గెట్ చేసి వారితో భేరసారాలు
- కల్లబొల్లి కబుర్లుతో పేదవాళ్లను మాయలో పడేస్తూ
- ఒక్కోక్కరి దగ్గర రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు వసూళ్లు
- తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించాలి
- బీదవాళ్లకు బేషరతుగా ఇళ్లు ఇవ్వాలి
- మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.మధుసూదన్ రెడ్డి(జిఎంఆర్)

దేవరకద్ర ప్రతినిధి, జూన్ 22(తీన్మార్ న్యూస్):

పేదలకు, నిరుపేదలకు సొంత ఇల్లు ఓ కల ఎప్పటికైనా తాము సొంతగా ఓ ఇల్లు సంపాదించుకోగలమా? అనే ఆశ. కానీ అదే ఆశ ఓ అధికార పార్టీ మాయగాళ్లకు కాదు కాదు మాయ' ప్రజా ప్రతినిధులు, నాయకులకు' వరంగా మారిందని మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి.మధుసూదన్ రెడ్డి(జిఎంఆర్) హెచ్చరించారు. మహబూబ్ నగర్ జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం, దేవరకద్ర మండల కేంద్రంలోని ఇస్రంపల్లి గ్రామస్తులు మాజీ సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి, సలాం, వెంకట్ రెడ్డి, గొల్ల కృష్ణయ్య, వాకింటి రాజు, కురువ చిన్న మన్యం, కుమ్మరి రామచంద్రయ్య, హరిజన్ తిరుపతయ్య, డబుల్ బెడ్ రూమ్ సమస్యలను జిఎంఆర్ దృష్టికి తీసుకురావడంతో విలేకరుల సమావేశంలో ఇస్రంపల్లి గ్రామానికి చెందిన పేదలు, మధ్య తరగతి కుటుంబాలనే టార్గెట్‌గా చేసుకున్న 30 మంది నుంచి డబ్బులు వసూళ్లు చేశారని ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా జిఎంఆర్ మాట్లాడుతూ ఇస్రంపల్లి గ్రామంలో రూ.30 లక్షలు రూ.70 లక్షల వరకు వసూళ్లు చేశారని కోరారు. పేదలు గౌరవప్రదంగా జీవించడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో అధికార పార్టీ నేతలు లబ్ధిదారులకు చుక్కలు చూపిస్తున్నారని అన్నారు. బడుగు జీవుల సొంతింటి కలను ఆసరాగా చేసుకొని ఇళ్లు ఇప్పిస్తాం అని వారికి ఆశపెట్టి లక్షల్లో వసూలు చేస్తున్నారని తెలిపారు. డబ్బిస్తే కచ్చితంగా ఇల్లొస్తుందనే నమ్మకంతో అప్పు చేసి ఉన్న కాస్త బంగారం అమ్మి మరీ ఆ డబ్బంతా అధికార పార్టీ నాయకుల చేతుల్లో పోస్తున్నారని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల ఈ దందా నడుస్తోందని అన్నారు. ప్రభుత్వం కట్టించిన ఇళ్లు, పేదల చేతికి ఎప్పుడొస్తాయో ఏమో గానీ డబుల్ బెడ్‌రూం పథకం మాత్రం అక్రమార్కులకు కాసుల పంట పండిస్తోందని కోరారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఎలాంటి పైరవీలు లేకుండా డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెబుతున్న మాటలను అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు తుంగలో తొక్కి సర్కార్ పథకానికి అప్రతిష్ట తెచ్చే విధంగా ప్రవర్తిస్తూ అక్రమ వసూళ్ల దందాకు తెరలేపిన సంఘటన దేవరకద్ర నియోజకవర్గం చర్చనీయాంశంగా మారిందని ఆరోపించారు. అమాయక పేదలకు ఇళ్లు ఇప్పిస్తామని ఎమ్మెల్యే మా మాటే వింటాడు, మేము చెప్పిన వారికే ఇళ్లు ఇస్తారని కల్లబొల్లి కబుర్లు చెప్పి సూమారుగా 30 కుటుంబాల నుంచి ఒక్కోక్కరి దగ్గర రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు వసూళ్లు చేసినట్లు బాధితుల చెప్పుకుంటున్నారని కోరారు. పైరవీతో మీకు ఖచ్చితంగా డబుల్ బెడ్ రూం ఇల్లు ఇప్పిస్తామంటూ లక్ష వరకూ అధికార పార్టీ నాయకులు డిమాండ్ చేస్తూ, మీరు దరఖాస్తు చేస్తే చాలు మీగతా పని అంతా మేము చూసుకుంటాం, ఖర్చులకు డబ్బులు అవసరం ఉంటుందని ముదస్తూగానే పేదల నుంచి డబ్బులను దండుకుంటున్నారని అన్నారు. గ్రామ ప్రజలను మస్కా కొట్టించి'డబుల్' ఇళ్లలో అక్రమాలు, సర్పంచ్‌దే కీలక పాత్ర అని అన్నారు. ఇప్పటికైనా ఇలా డబ్బులు వసూలు చేసే రాజకీయ నాయకులపై జిల్లా కలెక్టర్ కఠినంగా చర్యలు తీసుకొని బీదవాళ్లకు బేషరతుగా ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ మహమ్మద్, వాకింటి కృష్ణయ్య, ఉల్లి కొండన్న, బుచ్చన్న, గొల్ల రాములు, కురువ శివన్న, కురువ కథలయ్యా, పిట్టల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసమే ముఖ్యమంత్రి సహాయనిధి

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



పెబ్బేరు, జూన్ 22(తీన్మార్ న్యూస్):

అత్యవసర సమయాల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకునే పేదలను ఆదుకోవడమే ముఖ్యమంత్రి సహాయనిధి లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన సీఎం సహాయనిది చెక్కులను అందజేశారు. పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన రాములు, కురుమన్న, ఎంఏ మజీద్ అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకోగా బీఆర్ఎస్ నాయకుడు ఎండి మజీద్ వారి చికిత్స నిమిత్తం అయిన ఖర్చులు మంత్రి కి విన్నవించుకోగా ఎండి మజీద్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రాములు 14వేలు, కురుమన్న రూ.20500/-, ఎంఏ మజీద్ రూ.20500/- రూపాయల చెక్కులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యానికి గురై అత్యవసర సమయంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు నజీర్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



పెబ్బేరు, జూన్ 22(తీన్మార్ న్యూస్):

పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెబ్బేరు మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను గురువారం సర్పంచ్ గోవిందు నాయుడు ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.

## తెలంగాణ ఎందరో అమర వీరుల త్యాగానికి ప్రతిఫలం

- యాచారం మండలం ఎంపీపీ కొప్పు సుకన్య భాషా



యాచారం, జూన్ 22(తీన్మార్ న్యూస్):

యాచారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకలు మండల అధ్యక్షురాలు కొప్పుసుకన్య బాషా గణంగా నిర్వహించి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసినటువంటి అమరవీరులకు నివాళ్ళు అర్పించి వారి ఆత్మలకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ యొక్క కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంఆర్ఓ సుచరిత, ఇరిగేషన్ డిఈ మంజుల, ఎంపీఓ ఉమారాణి, డిటీ ప్రవీణ్, ఏఈ ఉస్మాన్, వ్యవసాయ ఏఈ సందీప్, ఏపీఓ లింగయ్య, శివశంకర్ తధితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నోటు పుస్తకాల పంపిణి


రామన్నపేట, జూన్ 22(తీన్మార్ న్యూస్) :

మండలంలోని కొమ్మయి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ హైదరాబాద్ వారి సౌనన్యం తో 200 ఉచిత నోట్ పుస్తకాల పంపినీ హెడ్ మాస్టర్ పి.యాదగిరి మరియు ఉపాద్యాయుల చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతం లో ఉన్న స్కూల్స్‌ను శోదించి నిరుపేద విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడం వాసవి క్లబ్ వారి సహృదయతకు నిదర్శనం అని కొనిద్యాడుతూ వాసవి క్లబ్ హైదరాబాద్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం బి.వెంకటరెడ్డి, ఎ.నాగభూషణం, కే.విజయవెంకన్న, కే.మల్లయ్య, ఎస్.అలివేలు తదితరులు పాల్గొన్నారు.



## ఖానాపురం ప్రాథమికోన్నత పాఠశాల సమస్యలను పరిష్కరించాలి



- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ ప్రవీణ్

ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూన్ 22(తీన్మార్ న్యూస్):

నగరంలోని ఖానాపురం లో ఉన్నటువంటి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ బృందం సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మంత్రి ఓపక్క మేము ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నామని విద్యా దినోత్సవ సంబరాలని మనబడి మన బస్తి అని ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారు కానీ ఖానాపురం లో ఉన్నటువంటి ఒకటి నుండి ఏడవ తరగతి వరకు ఉన్నటువంటి ప్రాథమికోన్నత పాఠశాలలో 100 మంది విద్యార్థులు చదువుకుంటా ఉన్నారు, కానీ వీరికి ఐదు తరగతి గదులు మాత్రమే ఉన్నాయి ఓ పక్క పెచ్చులు ఊడిపోయినటువంటి స్లాబులు మరోపక్క ఎప్పుడు కూలిపోతుందో తెలియనటువంటి ప్రహరీ గోడ చాలీచాలని నటువంటి బాత్రూంలు సమస్యల నిలయంలో రోజు వంద మంది విద్యార్థులు చదువుకుంటా ఉన్నారు, కానీ ఇక్కడ ఉన్నటువంటి మంత్రి కి విద్యాశాఖ అధికారులకు మన బస్తీ మనబడి కింద బాగు చేసే దానికోసం ఈ స్కూలు కనిపించలేదని ఆయన ప్రశ్నించారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు మంత్రిగారు స్పందించి స్కూలుకు సరిపడా అదనపు గదులను నిర్మించాలని ఇక్కడున్నటువంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శరత్, ఎస్.సాయి చరణ్, మహేష్, వేణు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో దశాబ్ది ఉత్సవాల దగా నిరసన కార్యక్రమం

- కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం
- మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్






దేవరకొండ, జూన్ 22(తీన్మార్ న్యూస్):

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని వేచిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ప్రచారం చేసుకుంటుంది అన్నారు. అందుకు నిరసనగా దశాబ్ది దగా పేరుతో టీపీసీసీ అధ్యక్షుడు శ్రీ రేవంత్ రెడ్డి పిలుపు మేరకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ పదితలల దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం డీసీసీ అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో ఏం అభివృద్ధి చేసేందని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హామీలు ఇవ్వడమే గానీ వాటిని అమలు చేయడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఓటమి భయంతో రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో ఎం అభివృద్ధి చేసిందని ఉత్సవాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండమల్లెపల్లి ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డి, వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, డీసీసీ నాయకులు కుక్కల గోవర్ధన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సంజీవ్ రెడ్డి, లెండల మోహన్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కృష్ణయ్య, ఎల్లయ్య, రాజేష్ రెడ్డి, నాగభూషణం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు యునుస్, పి ఏ సి ఎస్ చైర్మన్ వెంకటయ్య, వైస్ ఎంపీపీ యది గౌడ్, కాసర్ల వెంకటేశ్వర్లు, కార్యనిర్వక అధ్యక్షులు పాపా నాయక్, బద్దల శీను, సైదులు, పద్దెల శీను, మాజీ సర్పంచ్ పల్లె సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ హరి నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు నేనావత్ కుమార్ నాయక్, ఉమెర్, అంబటి శివ, బాలకృష్ణ, సాయి నాయక్, సుభాష్, నారాయణ, లక్ష్మణ్, నాగరాజు, రమేష్ నాయక్, రాజు, ఖదీర్ సేవ, సర్పంచులు, ఎంపిటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

- బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్
- మొండి గౌరెల్లి గ్రామం లో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం





యాచారం, జూన్ 22(తీన్మార్ న్యూస్):

యాచారం మండలంలోని మొండి గౌరెల్లీ గ్రామంలో బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య, మండల అధ్యక్షులు తాండ్ర రవీంధర్, మొండి గౌరెల్లి ఉప సర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి, గురువారం మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల అద్యక్షులు తాండ్ర రవీంధర్ అద్వర్యం లో మహాజన్ సంపర్క్ అభియాన్ తెలంగాణా లో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా బూత్ అధ్యక్షులు గుడాల వెంకటేష్, శెట్టిపల్లి శివ కుమార్ ఆధ్వర్యంలో మొండి గౌరిల్లి గ్రామం లో ఇంటింటికి వెళ్లి తొమ్మిది సంవత్సరాల నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమలా గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమం లో కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్, ఉపసర్పంచ్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల యాదగిరి రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, వార్డ్ మెంబెర్స్ మొగిలి అంజమ్మ, కుంటి పాండు యాదవ్, ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, మర్రిపల్లి సోమ శేఖర్, గుడుగుంట్ల రాజశేఖర్, మాధం రవి, కర్నాటి యాదయ్య, మంగలి యాదయ్య, కర్నాటి అంజి, గుడాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట చెన్నకేశవ స్వామి ఆలయానికి రూ.2.50 కోట్లు నిధులు





- గుడి అవరణంలో ప్రత్యేక పూజలు
- పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 22(తీన్మార్ న్యూస్):

జిల్లాలోని రామన్నపేట పట్టణ కేంద్రంలోని శ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. దేవాలయ పునర్నిర్మాణానికి రూ. 2.50 కోట్లు మంజూరు చేసినందుకుగాను ఎమ్మెల్యే చిరుమర్తికి పట్టణ వాసులు సన్మానించారు. పట్టణ ప్రజలు, చెన్నకేశ్వర స్వామి భక్తులు గర్వపడేలా దేవాలయ పునర్నిర్మాణం చేస్తామని, టెండర్ల ప్రక్రియ పూర్తవగానే పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, టిఆర్ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, స్థానిక ఎంపీటీసీ గొరిగి నరసింహ, వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, ఎండి ఆమీర్, సర్పంచులు గుత్తా నర్సిరెడ్డి, ఉప్పు ప్రకాష్, ఉప సర్పంచ్ పొడిచేడు కిషన్, నాయకులు బందెల రాములు, బద్దుల రమేష్, ఆకవరపు మధుబాబు, ఎండి ఇనాయత్, రామిని రమేష్, జడ సంతోష్, పున్న వెంకటేశం, వార్డు సభ్యులు బడుగు రఘు, లవణం రాధిక, బాలగోని శివ, ఎండి నాజర్, ఎండి గౌసియా, దుండగుల సమ్మయ్య, బొడ్డు అల్లయ్య, ఎండి అన్వర్, ఆముద లక్ష్మణ్, మన్సూర్ అలీ, వనం భిక్షం, కన్నయ్య, సల్ల సత్య, ప్రకాష్, నోముల శంకర్, జెట్టి శివప్రసాద్, ఆవుల శ్రీధర్, బలువుల కృష్ణ, జాల అమరేందర్ రెడ్డి, శివరాత్రి కుమార్, కల్లూరి నరేష్, బాసాని రాజు, గాదె శ్రీకాంత్, గాదే రాము, కుక్కు సాయి, ఉప్పు శ్రీను, గ్రామపుర ప్రముఖులు, ఆలయ చైర్మన్ లవణ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న యాచారం పోలీసులు

యాచారం, జూన్ 22(తీన్మార్ న్యూస్):

పోలీసులు అంటే కఠినంగా ఉంటారని అందుకే కొంత మంది పోలీస్ స్టేషన్ కి వెళ్లాలన్నా భయపడేవారు ఉన్నారు. కానీ పోలీసులు ప్రజల రక్షణకే కాకుండా వారి కష్టసమయంలోనూ తోడుగా నిలుస్తున్నారు. ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరిస్తూ ఎవరికి ఏ కష్టమొచ్చినా మేమున్నామంటూ వస్తున్నారు. పోలీసులు అంటే కఠినత్వమే కాదు, మానవత్వం కూడా ఉందని నిరూపించుకున్నారు. యాచారం పెట్రోల్ మొబైల్ సిబ్బంది వినోద్, కృష్ణ రాత్రి విధులలో భాగంగా తక్కళ్లపల్లి తండా వద్ద వాహనాన్ని నిలుపుకుని ఉండగా గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు పై పడి ఉండటం గమనించి మానవతాదృక్పథంతో పెట్రోల్ మొబైల్ వాహనం లో చికిత్స నిమిత్తం దగ్గరలోని పీపుల్ హాస్పిటల్ మాల్ కి తరలించారు.

## జిల్లా కేంద్రంలో సన్రైజర్ ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్



ములుగు, జూన్ 22 (తీన్మార్ న్యూస్):

సన్రైజర్ ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు దుర్గం రాజకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిలభారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో పలు స్కూళ్లను సర్వే చేయగా ప్రైవేటు స్కూళ్లలో ఏ జీవోలు లేకుండానే బుక్స్, టై బెల్టు, యూనిఫామ్స్ అమ్మడం జరుగుతా ఉంది విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు ప్రత్యేకంగా సన్రైజర్ ప్రైవేట్ స్కూల్ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారు. బయట టీచర్లు ఒక ఫీజు అయితే ప్రిన్సిపాల్ ఒక ఫీజు వేస్తున్నారు. ఎటువంటి సౌకర్యాలు లేకుండా అక్రమంగా స్కూల్ ను నడిపిస్తున్న ఆ స్కూల్ పై జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ఆ స్కూల్లో సీజ్ చేసి విద్యార్థులకు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, రమేష్, ప్రవీణ్, నరేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలు నెరవేరుస్తాం

- సర్పంచ్ మనీష్ గౌడ్



భువనగిరి రూరల్, జూన్ 22(తీన్మార్ న్యూస్):

తెలంగాణ రాష్ట్ర కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ఆశయాలు నెరవేర్చలని వడాయిగూడెం సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ప్రజలకు కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద జరిగిన అమరవీరుల దినోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. అమరవీరుల త్యాగాలు వృదా కావని కొనియాడారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతి కార్యాలయం అవరణలో జరిగిన సమావేశంలో అమరులకు మౌనం పాటించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సంస్మరణ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీల పోశెట్టి గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆమని, వార్డు సభ్యులు కళ్లెం గౌడ్, బబ్బూరి సాగర్ గౌడ్, చుక్కల కమలమ్మ, కోట పోచయ్య, ఎశబోయిన లక్ష్మి, కోట స్వామిదాస్, ఫీల్డ్ అసిస్టెంట్ బబ్బూరి శంకర్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బబ్బూరి పోశెట్టి గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్, గుండు రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ పీటర్ పాఠశాల విద్యార్థికి నవోదయ సీటు

- ఘనంగా సన్మానించి అభినందించిన గ్రామ సర్పంచ్ శ్రీలత



మోటకొండూరు, జూన్ 22(తీన్మార్ న్యూస్):

మండల కేంద్రంలోని సెయింట్ పీటర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి గండికోట సాయి వర్షిత్ 2023 -24 విద్యా సంవత్సరానికి గాను జవహర్ నవోదయ విద్యాలయం చలకుర్తిలో సీటు పొందారు. ఈ సందర్భంగా మోటకొండూరు గ్రామ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత విద్యార్థిని శాలువాతో సత్కరించి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సెయింట్ పీటర్ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ మీసాల రాజయ్య, కరస్పాండెంట్ కానుకుంట్ల రవీందర్ మాట్లాడుతూ మోటకొండూరు మండలంలో గత 18 సంవత్సరాల క్రితం స్థాపించి ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన ఘనత సెయింట్ పీటర్ పాఠశాల అని అన్నారు. ఇంకా భవిష్యత్తులో మరెన్నో విద్యార్థులను మంచి ఉన్నత స్థాయికి తీసుకు వెళ్లేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు కలిసి సీటు పొందిన విద్యార్థికి షాలువతో సత్కరించి అభినందించారు. బాగా కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ పాఠశాల ప్రిన్సిపల్ మీసాల రాజయ్య, కరస్పాండెంట్ కానుకుంట్ల రవీందర్, గ్రామ వార్డు సభ్యులు స్వరూప,నాగరాజు, జహంగీర్, మల్లేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ ప్రజలకు మోసపూరితమైన హామీలు





- దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనం వృధా
- కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో దగపడ్డ తెలంగాణ
- దేవరకద్ర అవినీతికి అడ్డు అదుపు లేకుండా
- ప్రతి ప్రభుత్వ పథకంలో కమిషన్లు దండుకుంటున్న ఎమ్మెల్యే
- పెద్ద ఎత్తున ర్యాలీ నిరసన కేసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం
- దేవరకద్ర కాంగ్రెస్ నాయకులు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్
- మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ ప్రశాంత్ రెడ్డి

దేవరకద్ర ప్రతినిధి, జూన్ 22(తీన్మార్ న్యూస్):

కేసిఆర్ ఎన్నికల్లో ప్రజలకు మోసపూరితమైన హామీలలో కేజీ నుంచి పీజీ ఉచిత నిర్బంధ విద్య, ఫీజ్ రీయంబర్స్ మెంట్,ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి, దళితులను, నిరుద్యోగులను, అన్నదాతలను తదితర అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ కేసీఆర్ పాలన చేస్తున్నారని, దేవరకద్ర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లా, దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో టీపీసీసీ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాందాస్ అధ్యక్షతన ర్యాలీ,నిరసనతో సీఎం కేసీఆర్ తప్పుడు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని దగా చేసి, దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనాన్ని వృధా చేస్తున్న టిఆర్ఎస్ వైఖరికి నిరసనగా దశాబ్ది దగా పేరుతో నియోజకవర్గ కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలు తో కూడిన, కేసిఆర్ పది తలల కేసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేసి, అనంతరం ఎమ్మార్వో కి ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేర్చాలని దేవరకద్ర కాంగ్రెస్ నాయకులు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ ప్రశాంత్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తప్పుడు హామీలు ఇచ్చి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఆశ చూపి పేద ప్రజలను, తెలంగాణ రాష్ట్రాన్ని తొమ్మిదేళ్లుగా ముఖ్యమంత్రి కేసీఆర్ దగా చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడి పదేళ్ల గడవక ముందే ప్రజలను మభ్య పెట్టేందుకు తొమ్మిదేళ్లకే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరపడం బిఆర్ఎస్ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో ప్రజలు ఎవరు పాల్గొనడం లేదని జియంఆర్ తెలిపారు. తొమ్మిదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వ రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణాలో కేసీఆర్ కుటుంబం ఒక్కటే లాభపడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జరిపేది దశాబ్ది ఉత్సవాలు కాదని, దగా వేడుకలని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి నెలరోజులు దాటినా ఇప్పటికీ చాలా మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మాటలు చెప్పడం తప్ప చేసింది ఏమి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి పాప ప్రాయశ్చిత్తం చేసుకోవాలని కోరారు. దేవరకద్ర నియోజకవర్గంలో ముఖ్యంగా ఎమ్మెల్యే అల వెంకటేశ్వర రెడ్డి అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోతున్నాయని అన్నారు. కరివేన ప్రాజెక్టులో కమిషన్లు, చెక్ డ్యామ్ నిర్మాణాల్లో కమిషన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో కమిషన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లో కమిషన్లు, ప్రతి పనిలో అవినీతి, ప్రతి దాంట్లో కమిషన్లు దండుకుంటున్న కమిషన్ల ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా ఓడిస్తామని అన్నారు. కేసిఆర్ మాటలు కోటలు దాటుతాయి, చేతలు ఆయన ఫామ్ హౌస్ గడప కూడా దాటడం లేదు అని హెద్దేవా చేశారు.దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి ఆయన అభివృద్ధి గురించి ఆలోచించడం తప్ప ప్రజల అభివృద్ధి గురించి వారి కష్టాల గురించి పట్టించుకునే సోయిలో లేడు. నల్ల మట్టి కొట్టుకొని, ఇసుకను కొట్టుకొని అవినీతి సొమ్మును కూడబెట్టుకొని కోట్లు పెట్టీ హైదరాబాద్ లో పెద్ద బిల్డింగ్ కట్టుకొని, నియోజకవర్గంలో భూములు కొనుగోలు చేయడం తప్ప. నియోజకవర్గనికి ఆయన చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ వీర్లపల్లి శంకర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ గౌడ్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు కె. అరవింద్ కుమార్ రెడ్డి, టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామదాసు మరియు దేవరకద్ర నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## అమరుల సంస్మరణ ర్యాలీ ప్రారంభించిన వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్



సూర్యాపేట టౌన్, జూన్ 22(తీన్మార్ న్యూస్):

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని 45 వ వార్డు విద్యానగర్ నందు బైక్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఈ ర్యాలీలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్, విశ్రాంత ఉపాధ్యాయులు నూకల వెంకటరెడ్డి, రాచకొండ శ్రీనివాస్, కలకోట లక్ష్మయ్య, వార్డు అధ్యక్షులు కుక్కడపు సాలయ్య, భిక్షం, సందీప్, వెంకటేష్, ఇస్మాయిల్, పలువురు నాయకులు, 200 మంది యువకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి

- కేయు రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస రావు



హన్మకొండ కేయు, జూన్ 22 (తీన్మార్ న్యూస్):

ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు మరువలేనివి అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస రావు అన్నారు. గురువారం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన అమరవీరుల సంసరణ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొని ఉద్యోగులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అమరవీరులు కన్న తెలంగాణాను అబివృద్ధి పథంలో నడిపి ముందుకు తీసుకోని వెళ్ళవలసిన బాధ్యత మన అందరి పై ఉంది అన్నారు. వారి త్యాగాలు, బలిదానాలు వృధా కావద్దు అన్నారు, వారి స్ఫూర్తి తో ముందుకు కదలాలి అన్నారు. నేడు విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో తెలంగాణా అమరవీరుల సంస్మరణార్ధం ఉద్యోగులు, విద్యార్థులు రెండు నిముషాలు మౌనం పాటించి, వారికీ ఘన నివాళులు అర్పించారు.

## అమరవీరుల త్యాగాలకు గుర్తింపు నిచ్చిండు కేసీఆర్

- అమరవీరుల సంస్మరణ ర్యాలీలో మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాల్ల అన్నపూర్ణ శ్రీనివాస్



సూర్యాపేట టౌన్, జూన్ 22(తీన్మార్ న్యూస్):

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల ఆశయాలను సాధిస్తూ వారి త్యాగాలకు ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రత్యేక గుర్తింపును ఇచ్చారని సూర్యాపేట పట్టణ మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన అమరవీరుల సంస్మరణ ర్యాలీకి పట్టణంలోని తొమ్మిదవ వార్డు నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరవీరుల పోరాటం, వారి త్యాగాలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చి దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్దే అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

## వికలాంగుల నిరసనకు మద్దతు తెలియజేసిన బీర్ల ఐలయ్య

ఆలేరు, జూన్ 22(తీన్మార్ న్యూస్):

పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద వికలాంగులు చేస్తున్న నిరసనకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల ఐలయ్య పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# దశాబ్ది ఉత్సవాలు కావు ఇవి తెలంగాణను దగా చేసే ఉత్సవాలు





- బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని దశాబ్ది ఉత్సవాలు..?
- మరోకసారి ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది
- దశాబ్ది దగా పేరుతో నిరసన కార్యక్రమం, వంటా వార్పూ
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి

హన్మకొండ, జూన్ 22 (తీన్మార్ న్యూస్):

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపట్టడాన్ని నిరసిస్తూ టిపిసిసి ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దశాబ్ది దగా పేరుతో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం, వంటా వార్పూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళల బోనాలతో ఆహ్వానించడం జరిగింది. దశాబ్ది దగా పేరుతో కేసిఆర్ దిష్టి బొమ్మను రావనాసురుడిలాగ తాయారు చేసి పది తలలు ఏర్పాటు చేసి తలలకు ప్రభుత్వ వైఫల్యాలను రాసి ర్యాలీగా వెళ్తూ దిష్టి బొమ్మను దగ్ధం చేసే ప్రయత్నంలో పోలీసులు అడ్డుకోవడం జరిగింది. సిఎం. కే.సి.ఆర్ హామీ ఇచ్చి అమలు చేయని ప్రధానమైన పది హామీలను గుర్తూ చేస్తూ ర్యాలీగా వెళ్లి హన్మకొండ %=ఙూ% కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షురాలు వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి బి. శోభారాణి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పేరు మీద కేసిఆర్ నిర్వహిసున్నటువంటి దానికి నిరసనగా గురువారం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో దశాబ్ది దగా పేరుతో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ ప్రాంత వాతావరణం చూస్తుంటే తెలంగాణా ఉద్యమకాలంలో ఉద్యమాలు చేసిన రోజులు గుర్తుకు వస్తున్నాయి. వరంగల్ జిల్లా అంటేనే అనేక ఉద్యమాలకు పురిటిగడ్డ, పుట్టినిల్లు. కాకతీయ యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్ వెంకట్ నారయణ ఆధ్వర్యంలో తమ ఆత్మ గౌరవం కోసం మరోమారు ఉద్యమించాలి. ఆచార్య జయశంకర్ తెలంగాణా ఐక్య వేదికను ఏర్పాటు చేసి తెలంగాణా రాష్ట్ర సమితి కన్నా ముందే తెలంగాణా ఉద్యమాన్ని 2002 వరకు ఒక వారధి లాగ ఉద్యమాన్ని నడిపిన ఘనత ఆయనది. తెలంగాణా రాష్ట్రము కోసం అవసరమైతే మేము ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నాం, ఈ దోపిడీకి వ్యతిరేకంగా అని మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రము ఏర్పడి తొమ్మిదిన్నర సంవత్సరాల తర్వాత మనం ఒకసారి వెనక్కి తిరిగి చుస్తే బిఆర్ఎస్ పాలనలో కేసిఆర్ చెప్పిన ఉపన్యాసాలు చెత్తబుట్టలో పడేసి ఇవాళ నీళ్ళు, నిధులు, నియామకాలు పక్కకు పోయాయి. తెలంగాణా రాష్ట్రము పునర్నిర్మాణం అంటే దొరల గడీలకు పునర్నిర్మాణం అవుతావుంది. తెలంగాణా రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు ఏమి ఉపయోగం జరగలేదు. ఇవాళ ఒక ధరణి వెబ్ సైట్ తో పేదల ప్రజల భూములను కొల్లగొడుతున్నారు. ప్రజా స్వామిక తెలంగాణా ఆత్మగౌరవం కోసం మరోకసారి ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆరోజు తెలంగాణా కోసం విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేస్తా ఉంటె కలత చెంది తెలంగాణా ఇస్తే ఈ రోజు తెలంగాణా ఇచ్చిన సోనియా గాంధీ ని విస్మరించి వక్రీకరించి చావు నోట్లో తలపెట్టి పోరాడి తెలంగాణా సాధించుకున్నాం అంటున్నాడు కే.సి.ఆర్.

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. దశాబ్ది ఉత్సవాలను బి.ఆర్.ఎస్. సొంత వ్యవహారంలా చూస్తూ ప్రభుత్వ ఖర్చులను దుర్వినియోగం చేస్తోంది. ఇది ప్రజలకు అసౌకర్యంగా ఉంది. గ్రామస్థాయి నుండి అధికారులందరూ బిఆర్ఎస్ సేవలో మునిగిపోయారు. పరిపాలన వ్యవస్థ స్తంభించి, ప్రభుత్వ యంత్రాంగం కుప్పకూలిపోయింది. తొమ్మిదిన్నర ఏండ్లలో సి.ఎం. కే.సి.ఆర్ హామీలను అటకెక్కించాడన్నారు. సి.ఎం. కే.సి.ఆర్ కేజీ నుంచి పీజీ ఉచిత నిర్బంధ విద్య, ఫీజ్ రీయంబర్స్ మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు, రైతు రుణ మాఫీ, 12 శాతం ముస్లిం రిజర్వేషన్లు, 12 శాతం గిరిజన రిజర్వేషన్లు ఇస్తానని చెప్పిన పది హామీలల్లో ఏ ఒక్క హామీను నెరవేర్చ లేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని, ఏం సాధించిందని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోందని ప్రశ్నించారు.



## రైతులకు వెంటనే రుణమాఫీ ప్రకటించాలి



మక్తల్, జూన్ 22 (తీన్మార్ న్యూస్):

రైతులు వ్యవసాయం కోసం తీసుకున్న లక్ష రూపాయలను రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పి సంవత్సరాలు గడుస్తున్నది, కానీ ఇంతవరకు రుణమాఫీ చేయలేదు ఏదో అరకొర చేసి ప్రభుత్వం చేతులు దులుపుకున్నది. కానీ రైతుల రుణము మాత్రం ఇంతకీ ఇంత పెరిగిపోయి రైతుకు శాపంగా మారినది. బ్యాంకు అధికారులు రైతులు రుణాలు చెల్లించాలని నోటీసులు జారీ చేస్తున్నారు, కొత్త రుణాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వము మాఫీ చేస్తదని రైతులు ఆశపడి వడ్డీ పెరిగిపోయి నానా కష్టాలు పడుతున్నారు. ఇంతవరకు రెన్యువల్ కూడా చేసుకోలేదు. కావున వర్షాకాలం ప్రారంభమైనందున పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారులను రైతులు ఆశ్రయిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం చెప్పిన ప్రకారంగా లక్ష రూపాయలు రుణమాఫీ చేసి కొత్త లోన్లు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. రైతుబంధు సాకు చూపి రైతుల నడ్డి విరుస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రుణమాఫీ చేయాలని కోరుచున్నాము. ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే రైతు పక్షపాతిగా రుణమాఫీ జరిగే వరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం.

## తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

- టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు



తిరుమలాయపాలెం, జూన్ 22 (తీన్మార్ న్యూస్):

తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలో తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు, బానోతు రమేష్,పల్లి ఉపేందర్, రవీందర్ ను టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నయాం నిజాం దోరను తరిమి కొట్టి సోనియమ్మ కలలు కన్న బంగారు తెలంగాణను నిర్మించుకుందామని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. ప్రజాస్వామ్య బద్ధ పాలనకు కృషి చేసి,ప్రతి ఒక్కరు కేసిఆర్ చేసిన మోసాలను పసిగట్టాలని గుర్తు చేశారు. రాష్ట్రంలో రానున్నది మంచి రోజులే అని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు అధైర్య పడవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, పోట్ల కిరణ్ లింగయ్య ,ఎంపీటీసీ పాపా నాయక్, తిమ్మకపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు పత్తి నాగేశ్వరరావు, ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ ,యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్ ,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు సుమన్ రాజు ,చందు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జైశ్రీరామ్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



రాజపేట, జూన్ 22(తీన్మార్ న్యూస్):

రాజాపేట గ్రామం లో బుధవారం మరణించిన జిడ్డి నర్సింహ కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ తరఫున రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్, దాచేపల్లి రాజు, చెలమానపల్లి లక్ష్మన్, చిగుళ్ల బిరయ్య, కోయ ఉపేందర్, సంగం వేణు, సంగం ఆంజనేయులు, కోయ మధు, రాజు, మల్లయ్య, పౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య స్కూల్లో పుస్తకాలు అమ్మకం

విజయనగరం, జూన్ 22(తీన్మార్ న్యూస్):

బొబ్బిలి పట్టణంలో ఉన్న శ్రీచైతన్య స్కూల్లో యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను అమ్ముతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్మడంతో ఎస్ఎఫ్ఐ నేతలు పుస్తకాలు అమ్మకాన్ని అడ్డుకున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పుస్తకాలు అమ్మకూడదు. నిబంధనలను శ్రీచైతన్య స్కూల్ యాజమాన్యం ఉల్లంఘించి అధిక ధరలకు పుస్తకాలను అమ్ముతున్నారు. అధిక ధరలకు పుస్తకాలు అమ్మి తల్లిదండ్రులను దోపిడీ చేయడంతో ఎస్ఎఫ్ఐ నాయకులు కె. మణికుమార్, కె. డేవిడ్, బి.తేజ, కె. శ్రీను, ఎన్. కోటి అడ్డుకున్నారు. శ్రీచైతన్య స్కూల్లో పుస్తకాలు అమ్మకాలపై విద్యాశాఖ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. శ్రీచైతన్య దోపిడీకి విద్యాశాఖ అధికారులు కొమ్ముకాస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## యాదగిరిగుట్టలో చోరీ 40 తులాల బంగారం చోరీ



యాదగిరిగుట్ట, జూన్ 22(తీన్మార్ న్యూస్):

యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని ఓ ఇంట్లో చోరీ జరిగింది గురువారం సంఘటన స్థలాన్ని యాదగిరిగుట్ట ఏసీపి కోట్ల నర్సింహారెడ్డి, సిఐ పోలీస్ బృందం సందర్శించారు. క్లూస్ టీం రంగంలోకి దిగి కీలక ఆధారాలు సేకరించారు .40 తులాల బంగారం చోరీ అయినట్లు బాధితులు తెలిపారు.

## ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి







సూర్యాపేట టౌన్, జూన్ 22(తీన్మార్ న్యూస్):

నిబంధనలకు విరుద్ధంగా, అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకొని, వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముందు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం డిఈఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవుల నాగరాజు (పిడిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, బొజ్జ సైదులు మాదిగ (ఎంఎస్ఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు, వీరబోయిన లింగయ్య (బీసీ) విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు భారి అశోక్ (టిఎస్ఎఫ్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యా వ్యాపారమే లక్ష్యంగా చేసుకొని పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడుతున్నా, అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగా ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, కనీసం పర్మిషన్ లేకుండా నడుస్తున్నాయన్నారు. ఫీజుల నియంత్రణ లేకపోవడం మూలంగా, కనీస వసతులు పాటించకుండా పైపై మెరుగులు దిద్ది అంగులు, ఆర్భాటాలు, ప్రకటనలతో ఎన్ఐటీ, నీట్, ఐఐటి, ఒలంపియాడ్ అనే ఆకర్షనీయమైన పేర్లతో ఈ విద్యా సంవత్సరం విచ్చలవిడిగా ఫీజులు పెంచి విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి బలవంతంగా లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. అదనంగా వ్యాన్లు, పుస్తకాలు, యూనిఫామ్, టై, బెల్టు, షూస్, అడ్మిషన్, టీసీల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని, అధిక ఫీజులు, డొనేషన్లు, అక్రమ వసూళ్లను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తగుళ్ళ జనార్ధన్ యాదవ్ జన సేవా సమితి అధ్యక్షులు, వెంకటేష్ నాయక్ గిరిజన శక్తి, కోల కర్ణాకర్, మహేష్, వికాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు వెంకటేశ్వర్లును పరామర్శించి, మనో ధైర్యం

- బీర్ల అయిలయ్య



ఆలేరు, జూన్ 22(తీన్మార్ న్యూస్):

పట్టణ కేంద్రంలోని సిల్క్ నగర్ కాలనీకి చెందిన సీనియర్ పాత్రికేయుడు చింతకింది వెంకటేశ్వర్లు తండ్రి చింతకింది వాసుదేవ్ గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై బాధపడుతూ ఇటీవల మరణించారు. గురువారం ఈ విషయం తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య సీనియర్ పాత్రికేయుడు చింతకింది వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి వాసుదేవ్ చిత్రపటానికి పూలు సమర్పించి, నివాళు లర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ గత ఐదు, ఆరు సంవత్సరాలుగా తండ్రికి సేవ చేయడం హర్షణీయమని అన్నారు. గుడికెళ్లి దేవుడిని మొక్కిన, కన్నా తండ్రికి సేవ చేసిన ఒకటే అని అన్నారు. ఇంట్లో పెద్ద దిక్కుని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎం. ఎ. ఎజాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కట్టేగొమ్ముల సాగర్ రెడ్డి, కూళ్ల సిద్ధులు, ఉప్పలయ్య, చిలుకు కిష్టయ్య, యువజన నాయకులు కర్రే అజయ్, కల్వకుంట్ల లోకేష్, పర్రె రమేష్, మల్లెల శ్రీకాంత్, కుటుంబ సభ్యులు చింతకింది వెంకటేశ్వర్లు, చింత కింది జనార్ధన్, వరుణ్ కుమార్ విష్ణువర్ధన్, పద్మిని, ధరణి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైలార్‌గూడెం గ్రామ పాల సంఘం చైర్మన్‌గా మారెడ్డికొండల్ రెడ్డి



యాదగిరిగుట్ట, జూన్ 22(తీన్మార్ న్యూస్): మండలంలోని మైలార్ గూడెం గ్రామం పాల సంఘం చైర్మన్ గా ఉప సర్పంచ్ మారెడ్డి కొండల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించారు. తన వంతు బాధ్యతగా పాల ఉత్పత్తిని పెంచుతూ, రైతులకు అందుబాటులో ఉంటూ ఇబ్బందులు, లేకుండా వారి తోడ్పడుకు ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి బాలరాజ్, ఎడపల్లి మల్లేష్, బండి ముత్యాలు గోపాల వెంకటేష్, ఒగ్గు వెంకటేష్, పసుల శ్రీను, కాదూరి శ్రీశైలం, రమేష్, బండి ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై గొర్రెలు మృతి



రాజాపేట, జూన్ 22(తీన్మార్ న్యూస్):

రాజాపేట మండలం, రేణిగుంట గ్రామంలో విద్యుత్తు షాక్ గురై 16 వేల రూపాయల విలువైన రైతు బండి సిద్ధులకు చెందిన రెండు గొర్రెలు మృతి చెందాయి కరెంటు పోల్ దగ్గర ఉన్న ఎర్త్ వైరు కు తగిలి రెండు గొర్రెలు షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. బాధిత రైతుకు న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## రాజాపేటలో తెలంగాణ అమరుల సంస్మరణ కార్యక్రమం



రాజాపేట, జూన్ 22(తీన్మార్ న్యూస్):

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని రాజపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపిపి గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ అధ్యక్షతన ఎంపీడీవో పి.జ్ఞాన ప్రకాష్ రావు ఆధ్వర్యంలో అమరుల స్తూపం, చిత్రపటం నకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారిని స్మరించుకుంటూ 2 నిమిషములు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు ,ఇళ్ల స్థలాలు, సాధనకై ఈ నెల 26న తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

- విజయవంతం చేయాలని పిలుపు
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు




**ఆలేరు, జూన్ 22(తీన్మార్ న్యూస్):**

ప్రజాసంఘాల పోరాట వేదిక సమావేశం ఆలేరు ఏసిరెడ్డి భవనంలో నిర్వహించారు. ఈ సమావేశం నకు ముఖ్య అతిథిగా హాజరైన రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరు బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచినప్పటికీ పేదలకు ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని, డబుల్ బెడ్ రూములు ఇస్తామని 9 సంవత్సరాలుగా ప్రజలను మభ్యపెట్టిందని, పేదలకు సరిపడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించకపోవడం వల్ల పేదల సొంతింటి కల నెరవేరలేదని అన్నారు. పేదలకు ఇండ్లు ఇంటి స్థలాలు సాధనకై ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి 125 గజాల స్థలాన్ని పట్టా చేసి ఇవ్వాలని, ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకున్న పేదలపై ప్రభుత్వ నిర్బంధం వెంటనే ఆపాలి, అక్రమ కేసులు ఎత్తివేయాలని, గతంలో పట్టా పొందిన పేదవాళ్లకు ఇండ్ల జాగా సరిహద్దులను నిర్ణయించి మౌలిక వసతులు కల్పించాలని, ఇంటి స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి కనీసం ఐదు లక్షల నిర్మాణ వ్యయం ఇవ్వాలని అన్నారు. అలాగే బీడీ కార్మికులకు ఏలాంటి షరతులు లేకుండా పెన్షన్ ఇవ్వాలని, రైతుల రుణమాఫీని లక్ష రూపాయలు ఏక కాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిఐటియు మండల కన్వీనర్ మోరిగాడి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌలు, రైతు సంఘం మండల కార్యదర్శి సూదగాని సత్య రాజయ్య, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, సిఐటియు మండల కన్వీనర్ సంఘీ రాజు, రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేశం, వడ్డేమాన్ బాలరాజు, కటికం సుదర్శన్, కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సీట్ల అమ్మకమే లక్ష్యంగా ఐటీ రైడ్స్

**హైదరాబాద్, జూన్ 22(తీన్మార్ న్యూస్):**

తెలంగాణలోని పది ప్రైవేటు మెడికల్ కాలేజీలు నలభై ఐదు సీట్లు బ్లాక్ చేసి ఒక్కో సీటును కోట్లకు అమ్ముకున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. మెడికల్ కాలేజీలపై ఇలాంటి ఆరోపణలు చాలా కాలం గా ఉన్నాయి. అయితే ఈడీ ఇప్పుడు సోదాలు ప్రారంభించడంతో మరోసారి చర్చనీయాంశం అవుతోంది. తెలంగాణలో మొత్తం పది మెడికల్ కాలేజీల్లో ఈడీ అధికారులు ఒకే సారి సోదాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ తో పాటు 15 ప్రాంతాల్లో 11 బృందాలుగా విడిపోయి ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. కామి నేని , ఎస్వీఎస్ , ప్రతిమ , మమతా మెడికల్ కాలేజీల్లోనూ సోదాలు చేస్తున్నారు. మొత్తం పది మెడికల్ కాలేజీల యాజమాన్యాల ఇళ్లలో నూ సోదాలు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. ఎస్వీఎస్ మెడికల్ కాలే జీ, మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీ, ప్రతిమా కార్పొరేట్ కార్యాలయాల్లో జరుగుతున్నాయి ప్రతిమా గ్రూప్‌కి చెందిన ఆర్థిక లావాదేవీలను కూడా బయటకు తీస్తున్నారు. హైదరాబాద్ నగరంతో పాటు మహబూబ్‌నగర్ ,నల్లగొండ , రంగారెడ్డి ,మేడ్చల్ జిల్లాల్లో ఈడీ రైడ్స్ జరుగుతున్నాయి. ముంబైలో ఃఓఅ కేంద్రంగా జరిగిన అక్రమాలపై దేశవ్యాప్తంగా ఈడి సోదాలు నిర్వహిస్తోంది. కోవిడ్ సమ యంలో హైదరాబాద్ హాస్పిటల్స్ నుండి ముంబై ఃఓఅ కు మెడికల్ కిట్స్ సప్లై అయిన క్రమంలో జరిగిన అక్రమాలు ఈ సోదాలకు కార ణంగా తెలుస్తోంది. భారీగా నిధులు మళ్లింపు జరిగినట్టు ఈడి అబి, యోగంతో ఈ దాడులు జరుగుతున్నాయి. మెడికల్ కాలేజీల్లో భారీగ అవకతవకలు జరిగాయని మరి ముఖ్యంగా ఫీజుల వసూళ్ల విషయం లో అక్రమాలు జరిగాయని తెలుస్తోంది. హైదరాబాద్ మెడికల్ కాలేజీ లకు సంబంధించిన సంస్థలు రూ.12వేల కోట్ల స్కామ్ లో ఇరుక్కున్నట్లుగా తెలుస్తోంది. కొన్నాళ్ల కిందట ఐటీ అధికారులు తెలంగాణ మంత్రి మల్లారెడ్డికి చెందిన ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీల్లో సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో మెడికల్ సీట్ల కోసం అనధికారికంగా పెద్ద ఎత్తున నగదు తీసుకున్నారని.. వాటిపై దర్యాప్తు చేయాలని ఈడీకి ఐటీ అధికారులు లేఖ రాశారు. కానీ ఇప్పటి వరకూ ఈడీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఐటీ అధికారులు రాసిన లేఖల ఆధారంగా ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారా లేకపోతే.. ముంపై బీఎంసీ స్కామ్ ఆధారాంగా అన్నది తెలియాల్సి ఉంది.

# మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు...

**కమాన్‌పూర్, జూన్ 22(తీన్మార్ న్యూస్):**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని జామా మజీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలను చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆలయాల్లో చర్చిల్లో మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు భాగంగా కమాన్ పూర్ మండల కేంద్రంలో ని మజీద్‌లో న్యాయభ్ ఖాజీ సాబ్ మొహమ్మద్ వహాబ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు.

# ఏమి సాధించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు






- కెసిఆర్ ప్రభుత్వం పై పొంగులేటి ఫైర్
- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి స్వాగతం పలికిన సూర్యాపేట అనుచరులు

**సూర్యాపేట టౌన్, జూన్ 22(తీన్మార్ న్యూస్):**

ఏమి సాధించారని దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారని అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు ప్రభుత్వ సొమ్ము తో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఫైర్ అయ్యారు. బుధవారం హైదరాబాదు నుంచి ఖమ్మం వెళ్తూ టేకుమట్ల సమీపంలో పొంగులేటి అనుచరులు పెద్దిరెడ్డి రాజా, శనగాని రాంబాబు, మోదుగు నాగిరెడ్డి, నెరేళ్ల మధు, బాషాపంగు భాస్కర్, సాజిద్ ఖాన్ స్వాగతం పల్కారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ దోచుకున్న సొమ్ము ఎక్కడ ఖర్చు చేస్తే తగ్గిపోతుందోనని ధనిక రాష్ట్రమైన తెలంగాణను రూ.5లక్షల కోట్ల అప్పు చేసి ఇంకా అప్పుల పాలు చేసేందుకు ప్రభుత్వ సొమ్ముతో దశాబ్ది ఉత్సవాల నిర్వహిస్తున్నారు. చెరువులలో నాలుగు గంపల మట్టి తీసి 26వేల చెరువుల పునరుద్ధరణ చేసిన అని గొప్పలు చెప్తున్న కేసీఆర్ ప్రభుత్వం ఆ చెరువులను నిర్మించిన పార్టీలను ఎంత సన్మానించాలి. చౌక బారు ఎత్తుగడలతో మూడోసారి అధికారంలోకి రావలనుకుంటు నమ్మబలికె ప్రయత్నాలు చేస్తున్నారో ఈ సారి యావత్ తెలంగాణ ప్రజానీకం మోసపోవడానికి సిద్ధంగా లేరని ఎద్దేవా చేశారు. ఎన్నికలప్పుడే కేసీఆర్ కు ప్రజలు, ఉద్యమకారులు గుర్తొస్తారు. గడిచిన 9 ఏండ్లలో గుర్తురాని శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ మరో మూడు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని ఇప్పుడు గుర్తొచ్చింది. ఎన్నికలు వస్తున్నాయని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా రూ.5లక్షలను రూ. 3లక్షలు చేశారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయని కలలు కన్న తెలంగాణ బిడ్డలు కోర్కెలు కలలుగానే మిగిలిపోయాయని అన్నారు. మాయమాటలతో మభ్యపెడుతూ తెలంగాణ ప్రజల కష్టసుఖాలను వదిలేసి కేవలం కేసీఆర్ కుటుంబం కోసమే తాపత్రయ పడుతున్నారు. ప్రజల ఆంక్షలను నెరవేర్చడంలో కేసీఆర్ మోసం చేశాడని ఆక్షేపించారు. మభ్యమాటలతో మూడో సారి అధికారంలోకి రావలనుకుంటు కలలు కంటున్న కల్వకుంట్ల కుటుంబానికి కలలు కలలుగానే మిగిల్చి కష్టపడి పని చేసి తెలంగాణ బిడ్డలకు, వారి ఆత్మ గౌరవం నిలిపేందుకు తమ టీం తరుపున కృషి చేస్తాం. కలలు కన్న తెలంగాణ సాదించుకోవలన్న, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తిరిగి ప్రజలకు అండగా ఉండాలన్న సూచనలతో త్వరలో మంచి నిర్ణయం తీసుకోబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరై స్వాగతం పలికారు.

# హయ్యర్ ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్ అవార్డు అందుకున్న కేయు విద్యార్థినులు



లుక్కా స్నేహిత



మాలోతు నవత



మడిపోజు తేజశ్రీ

**హన్మకొండ కేయు, జూన్ 22 (తీన్మార్ న్యూస్):**

కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ విద్యార్థినిలు తెలంగాణా రాష్ట్ర హయ్యర్ ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్ అవార్డు ను అందుకున్నట్టు ప్రిన్సిపాల్ లు ఆచార్య పి మల్లారెడ్డి ఆచార్య ఎం సదానందం ఒక సంయక్త ప్రకటనలో తెలిపారు. అవార్డు అందుకున్న విద్యార్థులలో యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) నుంచి బిటెక్ సి.ఎస్.ఈ విద్యార్థిని లుక్క స్నేహితా, బిటెక్ సివిల్ విద్యార్థిని మాలోత్ నవత, కాంపస్ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ నుంచి బిటెక్ ఈ.సి.ఈ విద్యార్థిని మడిపోజు తేజశ్రీ ఉన్నారు, జూన్ 20వ తేదిన హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం విద్యా దినోత్సవ వేడుకలలో తెలంగాణా రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్ లింబాద్రి, విద్యా శాఖా కార్యదర్శి వాకాటి కరుణ, కార్యదర్శి దేవాసేన సమక్షం లో రాష్ట్ర విద్యా శాఖామంత్రి సబితా ఇందిరా రెడ్డి చేతులు మీదుగా సర్టిఫికేట్ నగదు పారితోషికం ఒక్కొకరికి రూపాయలు 10 వేల చెక్కు అందుకున్నట్టు వారు తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాసరావు, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు విద్యార్థిని లను అబినందించారు.

# గృహలక్ష్మి గైడ్ లైన్స్ ఇవే

**హైదరాబాద్, జూన్ 22(తీన్మార్ న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వం కొద్ది నెలల క్రితం గృహలక్ష్మి పథకాన్ని ప్రక టించిన సంగతి తెలిసిందే. సొంత జాగా ఉంటే ఇల్లు కట్టుకొనేందుకు రూ.3 లక్షల నగదు ఇవ్వడం ఈ పథకం ఉద్దేశం. అయితే, తాజాగా ఈ గృహలక్ష్మి పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను రోడ్లు, భవనాల శాఖ విడుదల చేసింది. ఈ మేరకు జీవో ఎంఎస్ 25ని విడు దల చేసింది. గృహలక్ష్మి పథకంలోభాగంగా కట్టుకొనే ఇల్లు మహిళ పేరు మీదనే ఉండాలి. లబ్ధిదారులు తమకు ఇష్టమైన డిజైన్ తో ఇల్లు కట్టుకోవచ్చు. ఈ పథకం పొందిన ఇంటిపై గృహలక్ష్మి లోగోను ఏర్పా టు చేయాలి. గృహలక్ష్మి పొందాలంటే సంబంధిత కుటుంబం ఫుడ్ సె క్యూరిటీ కార్డును కలిగి ఉండాలి. జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో, జీహెచ్ ఎంసీలో కమిషనర్ ఆధ్వర్యంలో గృహలక్ష్మి పథకం అమలు చేస్తారు. రెండు గదులతో ఆర్‌సీసీ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించ నున్నట్లు మార్గదర్శకాల్లో తెలిపారు.పథకం కింద లబ్ధిదారులకు రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని ఒకేసారి కాకుండా 3 సార్లుగా వారి ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇంటి బేస్ మెంట్ లెవల్, రూఫ్ లెవల్, ఇలా మూడు దశల్లో సాయం జమ చేస్తారు. ఇందుకోసం లబ్దిదారు మహిళ పేరిట ప్రత్యేక బ్యాంకు ఖాతా ఉంటుంది. జన్ ధన్ ఖాతాను ఎట్టిపరిస్థి తుల్లోనూ ఇందుకోసం వినియోగించరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీ, మైనార్టీలకు 50 శాతానికి తగ్గకుండా లబ్దిదారులను ఎంపిక చేయాలని జీవోలో పేర్కొన్నారు.రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. సొంత స్థలం ఉండి ఇం టి నిర్మాణం కోసం అర్హులైన లబ్దిదారులకు రూ.3 లక్షల ఆర్థిక సాయం అనేది బాగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3 వేల ఇళ్ల చొప్పున, మొత్తం 4 లక్షల కుటుంబాలు ఈ పథకం వల్ల లబ్ధి పొందుతాయని పేర్కొన్నారు. పేదల సొంత ఇంటి కల నెరవేర్చడం సీఎం కేసీఆర్ ఆశయం అని, గృహలక్ష్మి పథకం పేద లకు అందిస్తున్న వరం అని చెప్పారు.మార్చి 9న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో గృహలక్ష్మి పథకానికి సంబంధించి నిర్ణయం తీసు కొని అప్పుడే ప్రకటించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతలో 4 లక్షల కుటుంబాలకు రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ పథకానికి రూ.12 వేల కో ట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఈ మేరకు బడ్జెట్‌లో నిధులను కూ డా కేటాయించింది. పథకాన్ని జులై నుంచి ప్రారంభించాలని సీఎం కేసీఆ ర్ ఇప్పటికే అధికారులను ఆదేశించా రు. అందులో భాగంగానే తాజాగా మార్గదర్శకాలను విడుదల చేశారు.

# ఆదమరిస్తే.. అంతే

## బాధ్యత మరిచారా...?

- ఈ నిర్లక్ష్యనికి ఎవరూ బాధ్యులు..?
- అధికారులే సమాధానం చెప్పాలి అంటున్న తల్లిదండ్రులు..?
- త్రాగడానికి నీళ్లు లేక ప్రతిరోజు ఇంటి నుంచి వాటర్ బాటిలతో నీళ్లు
- ఉపాధ్యాయులు అధికారుల పరిస్థితి వచ్చామా పోయామా జీతం వచ్చిందా
- పిల్లలు ప్రమాదాలకు గురైతే ఎవరు కారుకులు...?
- కారుకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- జిల్లా అధికారులు వెంటనే స్పందించాలి




**దేవరకద్ర ప్రతినిధి, జూన్ 22(తీన్మార్ న్యూస్):**

సర్కార్ బడిలో ప్రమాదకరంగా నీటి సంపు త్రాగడానికి నీళ్లు లేక సంపూ నీళ్లు దిక్కు మరోపక్క ఆదమరిస్తే అంతే సావేదిక్కు అన్నట్లు నీటి సంపు దగ్గర అన్నం తిన్న ప్లేట్లతో దృశ్యం. ప్రతిరోజు కండ్లుకు కట్టినట్టుగా కనిపిస్తున్న అధికారులు ఉపాధ్యాయులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు కోపంతో ఊగిపోతూ అగ్రవ్యక్తం చేస్తున్నారు. మహబూబ్ నగర్ జిల్లా, దేవరకద్ర మండలం, గుడిబండ గ్రామంలోని సర్కారు బడిలో చెత్త చెదారం ఆపరశుభ్రత వాతావరణంలో చదువుకుంటున్న పేద విద్యార్థులు, పిల్లల చక్కని చదువుకు తెలంగాణ స్కూల్స్ దేశములోనే నెంబర్ వన్ కావాలని తెలంగాణ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది. కానీ పిల్లల బంగారు భవితకు బాటలు పరిచే గుడి లాంటి బడి సమస్యలతో సాలె గూడుగా నేడు మారిపోయిందని తల్లిదండ్రులు గ్రామ ప్రజలు అంటున్నారు. ఆదమరిస్తే అంతే సంగతులు అన్నట్లుగా పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బడికి పంపవలిసి వస్తున్న పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్లక్ష్యనికి ఎవరూ బాధ్యులు..??? ప్రమాదాలు అయితే ఎవరు కారుకులు...? అధికారులే సమాధానం చెప్పాలి అంటున్న తల్లిదండ్రులు ప్రజలు....? బడి పిల్లలకు ఇబ్బందులు జరుగుతున్న



పట్టించుకునే నాధుడు లేడా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పిల్లలు నిర్లక్ష్యానికి కారుకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికైనా అధికారులు ఉపాధ్యాయులు దృష్టిపెట్టి చేపట్టాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ ని బాధితునికి అప్పగించిన ఎస్ఐ షేక్ మస్తాన్

**కమాన్‌పూర్, జూన్ 22(తీన్మార్ న్యూస్):**

పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితునికి కమాన్ పూర్ ఎస్ ఐ షేక్ మస్తాన్ అప్పగించారు. కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కమాన్ పూర్ గ్రామానికి చెందిన చెందిన రకీబ్ మహమ్మద్ అనునతని యొక్క ఫోన్ ఎక్కడో పడిపోవడంతో కమాన్ పూర్ పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి బుధవారం కమాన్ పూర్ ఎస్సై షేక్ మస్తాన్ బాధితునికి ఫోన్ ని అందజేయనైనది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఐ ఈ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి, అంతేగాని అటువంటి వస్తువులను తమ దగ్గర ఉంచుకోవడం నేరం అని సందర్భంగా తెలిపినారు.

# పవన్ కామెంట్స్‌తో ప్రకంపనలు

విజయవాడ, జూన్ 22(తీన్మార్ న్యూస్):

వారాహి యాత్ర మొదలైనప్పటి నుంచి జనసేనాని పవన్ కళ్యాణ్ తన పవర్ ఫుల్ వ్యాఖ్యలతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నారు. ముఖ్యంగా కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై ఆయన విరుచుకుపడిన తీరు, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే బదులివ్వడం, దానికి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం స్పందించడం అన్నీ ఆసక్తికరంగా మారాయి. పదునైన వ్యాఖ్యలతో ఊపు మీదున్న జనసేనాని పవన్ ఈసారి కాకినాడ నుంచి పోటీ చేసే ఆలోచనలో ఉన్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక ద్వారంపూడి కూడా తనపై కాకినాడ నుంచి పోటీ చేయాలని సవాల్ విసిరారు. పవన్ కల్యాణ్ గతంలో తన ఎన్నికల అరంగేట్రంలో రెండు నియోజకవర్గాల నుండి వైజాగ్‌లోని గాజువాక, భీమవరం నుండి కూడా పోటీ చేసి విఫలమయ్యారు. ఒశ్రీబనీ తన ఓటమి కోసం రాజకీయ ప్రత్యర్థులు దాదాపు రూ.200 కోట్లు ఖర్చు చేశారని ఆయన ఇప్పుడు ఆరోపించారు. ఇక ఇప్పుడు వైజాగ్ పైనే ఎక్కువ ఫోకస్ పెట్టడంతో గత రెండు నియోజక వర్గాలను పవన్ టచ్ చేయకపోవచ్చు అని పలువురు అనుకుంటున్నారు. ఇదే విషయం గురించి ప్రశ్నించినప్పుడు.. పవన్ ఒక ప్రముఖ దినపత్రికతో ఇలా అన్నారు. "నేను ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి మరికొంత సమయం తీసుకుంటాను, నేను ఇంకా ఏ నిర్ణయం తీసుకుంటాను" అని అన్నారు. ఎన్నికలకు ఏడాది కంటే తక్కువ సమయం ఉన్నందున, ఖచ్చితంగా నటుడు, రాజకీయ నాయకుడైన పవన్ వీలైనంత త్వరగా తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని ప్రకటించాల్సి ఉంటుంది.వచ్చేదే లే అంటున్న పార్టీలు చివరి వరకు పోటీ చేసే నియోజకవర్గం పేరు చెప్పకపోతే మళ్లీ మరో ఓటమి ఖాయమనే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. నారా చంద్రబాబు నాయుడికి కుప్పం ఎలా ఉందో, వైఎస్ జగన్ పులివెందుల నుంచి ఎలా పోటీ చేస్తారో అలాగే ఆంధ్రప్రదేశ్‌లో పవన్ కళ్యాణ్‌కు సొంత నియోజకవర్గం ఉండాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టి అతను ఒక దానికి కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. గాజువాక, భీమవరం, కాకినాడ టౌన్‌లలో కాపు ఓటర్లు మెజారిటీ ఉన్నారు. అయితే కాపు సెంటిమెంట్ గతసారి పవన్ కళ్యాణ్‌కు ఉపయోగపడలేదు. కాబట్టి ఈ కులాల లెక్కల కంటే తటస్థ ఓటర్లు ఉన్న నియోజకవర్గాన్ని ఎంచుకోవడం పవన్‌కు మంచిదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# టీడీపీ వైఖరిపై

## కమలనాధుల్లో సందేహాలు

విజయవాడ, జూన్ 22(తీన్మార్ న్యూస్):

బీజేపీకి చేరువ కావాలని భావిస్తున్న తెలుగుదేశం పార్టీ వైఖరిపై కమలనాధుల్లో ఇంకా సందేహాలు వీడలేదు. రెండు రాష్ట్రాల్లో టీడీపీతో అనుసరించాల్సిన వైఖరిపై స్పష్టత కొరవడింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును అందిపుచ్చుకోవాలనే ఆలోచన బీజేపీలో కూడా ఉండటంతో పొత్తులపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో బిజేపితో తెలుగుదేశం పార్టీ పొత్తుల వ్యవహారంపై సస్పెన్స్ కొనసాగుతోంది. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం బీజేపీతో–టీడీపీ పొత్తు అనివార్యమైతే అది ఏపీకి మాత్రమే పరిమితమవుతుందని చెబుతున్నారు.తెలంగాణలో టీడీపీ ఓటు బ్యాంకును తమకు అనుకూలంగా మార్చుకోవాలని తెలంగాణ బీజేపీ నేతలు భావిస్తున్నా దానిపై బీజేపీ అధినాయకత్వం సానుకూలత వ్యక్తం చేయలేదని చెబుతున్నారు. తెలంగాణలో టిడిపితో బంధం కేవలం "సానుకూల వైఖరి, సందేశాల" వరకే బిజేపి పరిమితం అవుతుందని చెబుతున్నారు.ఏపిలోని జగన్ ప్రభుత్వానికి కేంద్రం ఇతోదికంగా ఆర్థిక సహాయం అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు కేంద్రం ఆర్దిక సహకారం కొనసాగుతుందని బిజేపి వర్గాలు చెబుతున్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వైసీపీతో తెగదెంపులు చేసుకోకుండా జాగ్రత్త పడుతున్నట్లు చెబుతున్నారు.ఏపీ తెలంగాణలో ఎన్నికల పొత్తులు, రాజకీయ అవగాహనలు పూర్తిగా మోదీ కనుసన్నల్లోనే జరుగుతున్నాయని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రధాని మోడి ఎవరితోనూ నేరుగా సంప్రదింపులు జరిపే అవకాశం లేకపోయినా, ఆయన ఆలోచనలకు అనుగుణంగానే ఏ నిర్ణయమైన ఉంటుందని చెబుతున్నారు.తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి ఎన్నికల బరిలో దిగాలనే ప్రతిపాదనలపై బీజేపీలోని ఓ వర్గం వ్యతిరేకిస్తోంది. చంద్రబాబు తమను గతంలో "వెన్నుపోటు" పొడిచారని, మిత్రధర్మానికి విరుద్ధంగా వ్యవహరించారని ఆ వర్గం ఆరోపిస్తోంది. ఇప్పుడు మళ్లీ ఎన్నికల్లో వైసీపీ వ్యతిరేక ఓటు బ్యాంకును అందుకోడానికి బీజేపీని కలుపుకుపోవాలనే చంద్రబాబు వ్యూహాలకు "చెక్" పెట్టేలా నిర్ణయాలు ఉండాలని చెబుతున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో టీడీపీ అవగాహన కుదిరినా,గతంలో మాదిరి అభ్యర్థుల ఎంపిక నుంచి ఎన్నికల ప్రచారం వరకు అన్నిట్లో జోక్యం చేసుకునే విధానాలకు స్వస్తి పలకాలని బీజేపీ భావిస్తోంది. బీజేపీకి కేటాయించే స్థానాల్లో టీడీపీ నాయకుల జోక్యం, డమ్మీలను పోటీలో ఉంచడం వంటి చర్యలపై అప్రమత్తంగా ఉండాలనే సూచనలు కూడా ఆ పార్టీ నేతలు అంతర్గత సంభాషణల్లో చెబుతున్నారు.ఏపీలో టిడిపిని వ్యూహాత్మకంగా వినియోగించుకోవడం వరకే పరిమితం కావాలని ఆ పార్టీ ఆలోచనగా కనిపిస్తోంది. "అన్ని జాగ్రత్తలతో" బాబుతో పొత్తులు కుదుర్చుకునే అవకాశాలు లేకపోలేదని బీజేపీ నేతలు చెబుతున్నారు. మాజీ సిఎం కిరణ్‌కుమార్ రెడ్డి తరహాలో బీజేపీలోకి త్వరలో మరికొంత మంది నాయకుల్ని చేర్చుకోవడం ద్వారా బలమైన అభ్యర్థుల్ని పోటీలోకి దింపాలని బీజేపీ భావిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ 10 లోకసభ స్థానాలు, 20 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయడానికి బిజెపి సమాయత్తం అవుతోంది. అదే సమయంలో బీజేపీలో ఉంటూ టీడీపీకి అనుకూలంగా వ్యవహరించే నేతలకు చెక్ పెడతారని ప్రత్యర్థులు చెబుతున్నారు.పైకి బిజెపి నేతలుగా కనిపిస్తూ, టిడిపి క్షేమాన్ని కోరుకునే వారికి ఈసారి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులుగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వకూడదని పార్టీ అగ్ర నాయకత్వం భావిస్తున్నట్లు చెబుతున్నారు. బిజెపిలోకి వచ్చిన మాజీ టిడిపి నేతలకు తిరిగి చంద్రబాబే అవకాశం ఇవ్వాలని వైరివర్గం నేతలు చెబుతున్నారు. బిజెపి అభ్యర్డులను కూడా నిర్ణయించే పెత్తనాలను ఇప్పుడు ఒప్పుకునే పరిస్థితులు లేవంటున్నారు.

# రాజాపేటలో ఇంటింటికి బిజెపి కార్యక్రమానికి శ్రీకారం









రాజాపేట, జూన్ 22(తీన్మార్ న్యూస్):

మండల కేంద్రంలో గురువారం ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని పురస్కరించుకొని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేయడంలో భాగంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు ఇంటింటికీ బిజెపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు ప్రారంభించామన్నారు. రైతుల రుణమాఫీ గత ఎన్నికల్లో గంధ మల్ల తపస్ పల్లి నీరును ఆలేరు ప్రాంతానికి అందిస్తామని చెప్పి మరలా రైతన్న మోసం చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం మరొకసారి ప్రాజెక్టుల పేరుతోనే ప్రజలు మోసం చేస్తుంది అని గంధమల్ల నీరు అందించి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నిరుద్యోగ భృతి డబుల్ బెడ్ రూములు మరిచి గృహలక్ష్మి పేరుతోనే మళ్లీ ప్రజలు మోసం చేయడాన కుట్ర చేస్తుందని అన్నారు. గత 8 సంవత్సరాల నుండి బీసీలను చిన్న చూపు చూసి బీసీ కార్పొరేషన్ కింద ఏ ఒక్కరికి రుణాలు అందించకుండా ఇప్పుడు కొత్తగా బీసీ లకు లక్ష రూపాయలు రుణాలు ఇస్తామని చెప్పడం బీసీలను మోసం చేయడమే నిజంగా బీసీలకు రుణాలు ఇవ్వాలనుకుంటే అప్లై చేసిన ప్రతి ఒక్కరికి రుణం ఇవ్వాలని గడువు తొలగించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ దాచపల్లి రాజు, మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, బింగు శ్రీనివాస్, రాజాపేట శక్తి కేంద్రం ఇంచార్జ్ డిజె లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర, సాధన పైన శంకర్, శ్రీశైలం, శేఖర్, రెడ్డి, సిద్ధులు, శ్రీను నాయక్, గణేష్ నాయక్, శ్రీహరి, శ్రీశైలం, సిద్దులు సంతోష్ పాల్గొన్నారు.

# ఇడుపుల పాయకు రాహుల్, సోనియా?

హైదరాబాద్, జూన్ 22(తీన్మార్ న్యూస్):

వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి రోజున షర్మిల తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయబోతున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోం ది. ఆ కార్యక్రమం కూడా అక్కడా ఇక్కడా కాకుండా ఏకంగా ఇడుపుల పాయలోనే జరుగుతుందని కాంగ్రెస్ వర్గాలు ప్రచారం చేస్తూండటం రాజకీయంగా సంచలనం సృష్టించేదే. నిజమో కాదో అధికారికంగా ప్రకటించేదాకా స్పష్టత లేదు కానీ.. నిజంగానే ఇలాంటి పరిణామం జరిగితే మాత్రం.. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో కాంగ్రెస్ భారీ వ్యూహంతో రంగంలోకి దిగుతుందని అనుకోవచ్చంటున్నారు. జులై 8న వైఎస్ జయంతి సందర్భంగా రాహుల్ గాంధీ, సోనియా గాందీ ,లు కడపజిల్లాలోని ఇడుపులపాయకు రానున్నారని, అక్కడ వైఎస్ సమాధి వద్ద నివాళులు అర్పించనున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతు న్నాయి. ఇదే జరిగితే వైఎస్ కుటుంబం మరలా కాంగ్రెస్ పార్టీకి దగ్గరవుతుందని అనుకోవచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కొంతమేర బలంగా ఉన్నప్పటికీ, ఏపీలో ఆ పార్టీ పూర్తిగా బలహీనపడింది. గత రెండు ఎన్నికల్లోనూ ఒక్కసీటును కూడా ఆ పార్టీ గెలుచుకోలేకపోయింది. మరి వైఎస్ కుటుంబం ఆ పార్టీతో కలిస్తే కాంగ్రెస్‌కు మళ్లి పునర్వైభవ ం సాధ్యమౌతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నా రు.వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల.. సొంతంగా పార్టీ నడపడం కన్నా జాతీయ పార్టీలో విలీనం చేయడం మంచిదని అనుకుంటు న్నారు. కర్ణాటకకు చెందిన డీకే శివకుమార్ మధ్యవర్తిత్వంతో ఇప్పట ికే చర్చలు పూర్తయ్యాయని చెబుతున్నారు. వైఎస్ఆర్ టీపీ అధ్యక్షు రాలు షర్మిలకు రాహుల్ గాంధీ సన్నిహితుడు కేసీ వేణుగోపాల్ ఫోన్ చేసి మాట్లాడారని.. విలీనంపై ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని అం టున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎం గా ఉన్న రోజుల్లో నాటి ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీతో సత్సంబంధాలు ఉండేది. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు వైఎస్ఆర్ కీలక పాత్రను పోసించారు. పైగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చివరి కోరిక.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడం. ఈ కారణం చెప్పి షర్మిల పార్టీని విలీనం చేయవచ్చని భావిస్తున్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కాంగ్రెస్ లో విలీనం అయితే.. ఆ ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉంటుంది. వైఎస్ .. తన జీవితాంతం కాంగ్రెస్ నే అంటి పెట్టుకుని ఉన్నారు. కాంగ్రెస్ వల్లే ఆయనకు అత్యున్నత పదవులు లభించాయి. అయితే ఆయన చనిపోయిన తర్వాత.. సోనియాపైనే జగన్ కుటుంబం దారుణ నిందలు మోపింది . వైఎస్ మరణం వెనుక సోనియా హస్తం ఉందని కూడా ఆరోపించారు. తమపై అక్రమ కేసు లు పెట్టించారని కూడా విమర్శించారు. సొంత పార్టీ పెట్టి కాంగ్రెస్ ను పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేశారు. ఇప్పుడు వైఎస్ కుటుంబం నుంచే అదీ కూడా వైఎస్ వారసుల్లో ఒకరు కాంగ్రెస్ చేరడం చిన్న విషయం కాదని.. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఓటు బ్యాంక్‌ను దగ్గరకు తీసుకోవడానికి ఇవి ఇవి ఉపయోగపడాయని అనుకుంటున్నారు. ఇప్పటి వరకూ జూలై ఎనిమిదో తేదీన సోనియా, రాహుల్ ఇడుపులపాయకు వస్తారన్న క్లారిటీ లేదు. అదే జరిగితే మాత్రం.. తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ మళ్లీ పుంజుకోవడానికి ప్లాన్లు అమలు చేయడం ప్రారంభించిందని అనుకోవచ్చు.

# 18 మంది ఎమ్మెల్యేలు ఎవరు

విజయవాడ, జూన్ 22(తీన్మార్ న్యూస్):

ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైంది ఇక తొమ్మిదినెలలే సమయం ఉంది. మరోసారి టార్గెట్ గుర్తు చేసి మరీ ఎమ్మెల్యేలకు క్లాస్ పీకారు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి. 175 సీట్లు గెలవాల్సిందే అంటున్న సీఎం 18 మంది ఎమ్మెల్యేల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్టోబర్ వరకూ గడువు ఇచ్చి మరీ పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. బాగుంటే సరే? లేదంటే ఇంటికే అని వార్నింగ్ కూడా ఇచ్చారు. గ్రాఫ్ లేకపోతే మీకే కాదు పార్టీక్కూడా నష్టమే అంటూ సీరియస్ అయ్యారు అఓ.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు కార్యక్రమం అంత్యంత కీలకం అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్. మీ పనితీరు బాగోలేని పక్షంలో టిక్కెట్లు ఇవ్వను.... చివరిలో మీరు నన్ను బాధ్యుడిని చేయవద్దని ఎమ్మెల్యేలకు జగన్ స్పష్టం చేశారు. కొన్ని మీడియా సంస్థలు మనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయని ఇందుకు దీటుగా సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా మనం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను ఉపయోగించుకొని అబద్దాలు, విషప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అలాగే రెండు రోజుల్లో ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ ఛాలెంజ్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రతీ సచివాలయానికి ఎమ్మెల్యే, అధికారులు వెళ్లి కూర్చొని ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నా రు. వారు అడిగిన ప్రతీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేలకు స్పష్టం చేశారు. జనం అడిగిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. అధికారులు కూడా వాటిని పరిష్కరించాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.జలఖ వర్క్‌షాపులో సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో డపగడపకూ కార్యక్రమం అత్యంత కీలకం అన్నారు. ఇది అందరికీ చాలా ఉపయోగపడే కార్యక్రమం అన్నారు. దీని ద్వారా పనితీరు బాగుంటే ఎమ్మెల్యేలను కొనసాగిస్తామని, గ్రాఫ్ బాగోలేకపోతే అలాంటి వారిని కొనసాగించడం కుదరదని సీఎం జగన్ తేల్చి చెప్పారు. అలాంటి వారిని కొనసాగించడం వల్ల వాళ్లకీ నష్టం, పార్టీకీ కూడా నష్టం వాటిల్లితుందని సీఎం జగన్ చెప్పారు. గడపగడపకూ కార్యక్రమం వల్ల గ్రాఫ్ పెరుగుతుందన్నారు. అలా జరగకపోతే.. మార్చక తప్పని పరిస్థితి వస్తుందని చెప్పారు. సర్వేలో ఆయా ఎమ్మెల్యేల గ్రాఫ్ అనుకూలంగా లేకపోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వలేమని స్పష్టం చేశారు.కొన్నికోట్ల మంది మనపై ఆధారపడి ఉన్నారని సీఎం జగన్ స్పష్టం చేశారు. గడగడపకు సర్వే ఆధారంగా కోట్ల మంది పేదవాళ్లకు మంచి జరుగుతుందన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు పనితీరు బాగోలేకపోతే? కొనసాగించడం వల్ల వాళ్లకీ నష్టం, పార్టీకీ కూడా నష్టమే అన్నారు. అంతేకాదు..కోట్లమంది పేదలకు కూడా నష్టం జరుగుతుందన్నారు. సర్వే చేసినప్పుడు మీమీ గ్రాఫ్‌లు బలంగా ఉండాలి. దీనికోసం గడపగడపకూ కార్యక్రమం ఉపయోగపడుతుంది. ప్రజలకు చేరువుగా ఉండడానికి గడగడపకు బాగా ఉపయోగపడుతుందన్నారు. దీనివల్ల మీ గ్రాఫ్ పెరగుతుంది. ఇంతకుముందున్నా.. బ్రహ్మాండమైన మెజార్టీలు తిరిగి మనకే రావాలన్నారు సీఎం జగన్. అందుకే గడపగడపకూ కార్యక్రమాన్ని మనం సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు.తీవ్రమైన ఎండల వల్ల కొన్ని ఇబ్బందులున్నాయన్న విషయం వాస్తవే అన్నారు సీఎం జగన్. ఇకమీదట గడపగడపకూ కార్యక్రమం ముమ్మరం కావాలన్నారు. సర్వేలు అనుకూలంగా లేకపోతే, టిక్కెట్లు ఇవ్వకపోతే.. నన్ను బాధ్యుడ్ని చేయొద్దని సూచించారు. రాజకీయాలను సీరియస్‌గా తీసుకోవాలని, గడపగడపకూ కార్యక్రమాన్ని కూడా అంతే సీరియస్‌గా తీసుకోవాలన్నారు. వచ్చే 9 నెలలు అత్యంత కీలకంకానున్నాయని చెప్పారు. మనం ఖచ్చితంగా గెలవాలి.. 175కి 175 సీట్లు రావాలంటూ పార్టీ శ్రేణులకు సీఎం జగన్ పిలుపునిచ్చారు.

## 30 కోట్ల లాస్ నేనే భరించా

రాజమండ్రి, జూన్ 22(తీన్మార్ న్యూస్):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అధికార వైసీపీ ప్రభుత్వానికి, తెలుగు చిత్రసీమలో అగ్ర కథానాయకుడు జనసేనాని పవన్ కళ్యాణ్కి మధ్య పరిస్థితి ఉప్పు నిప్పు అన్నట్లు ఉంది. రెండు రాష్ట్రాల ప్రజలకు ఆ సంగతి తెలుసు. రాజకీయంగా మాత్రమే కాదు... సినిమాల పరంగానూ పవన్ కళ్యాణ్ మీద వైసీపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. రాజకీయాల్లోకి వెళ్ళిన కొత్తల్లో పవన్ కళ్యాణ్ సినిమాలు అసలు చేయలేదు. 'వకీల్ సాబ్'తో ఆయన మళ్ళీ సినిమాలు స్టార్ట్ చేశారు. ఆ సినిమా విడుదల సమయంలో ఏపీ ప్రభుతం నుంచి కఠిన పరిస్థితులు ఎదురు అయ్యాయి. వంద రూపాయలకు పైగా ఉన్న టికెట్ రేటును తగ్గించారు. నేల టికెట్ రేటు అయితే ఐదు, పది మంది రూపాయలకు తీసుకు వచ్చారు. టికెట్ రేట్లు తగ్గించడమే కాదు... ప్రతి థియేటర్ దగ్గర ప్రభుత్వ నిబంధలనకు లోబడి టికెట్స్ రేట్స్ అమ్ముతున్నారో? లేదో? అని చెక్ చేయడానికి ప్రభుత్వ అధికారులను సైతం నియమించారు. టికెట్ రేట్స్ తగ్గించడం వల్ల తనకు 30 కోట్ల రూపాయలు లాస్ వచ్చినట్లు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. "ఏపీలో అధికార పార్టీకి వ్యతిరేకమైన వారు ఎవరూ వ్యాపారం చేయకూడదనే పరిస్థితి ఉంది. పారిశ్రామిక వేత్తలకు వెయ్యి కోట్లు పోతే... నాకు రూ. 30 కోట్లు లేదంటే రూ. 40 కోట్లు పోతున్నాయి. 'వకీల్ సాబ్', 'భీమ్లా నాయక్' సినిమాల సమయంలో టికెట్స్ రేట్స్ తగ్గించారు. ఆ రెండు సినిమాలు పెద్ద హిట్. పది రూపాయలు టికెట్ పెడితే ఎప్పటికి పెట్టుబడి వస్తుంది? ఆ రెండు సినిమాలకు ఏపీ వరకు నష్టం వచ్చింది. ఆ భారం రూ. 30 కోట్లు నేనే భరించాను" అని ఓ ప్రముఖ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ చేతిలో నాలుగైదు సినిమాలు ఉన్నాయి. అయితే... వాటిలో మేనల్లుడు సాయి ధరమ్ తేజ్, ఆయన కలిసి నటించిన 'బ్రో' సినిమా ముందుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ సినిమా విషయంలో ఇబ్బందులు ఏమైనా తలెత్తుతాయా? అనే సందేహం నెలకొంది. జూలై 28న ఈ సినిమా విడుదల కానుంది.పవన్ కళ్యాణ్ ఏపీ ప్రభుత్వ టికెట్ విధానంపై కామెంట్స్ చేయడంతో 'బ్రో' విషయంలో కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది. ఈ చిత్రానికి నటుడు సముద్రఖని దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. దీనికి టీజీ విశ్వప్రసాద్ నిర్మాత. ఇందులో కేతికా శర్మ, ప్రియా ప్రకాశ్ వారియర్ హీరోయిన్లు. బాలీవుడ్ బ్యూటీ ఊర్వశీ రౌతేలా ప్రత్యేక గీతం చేశారు. 'బ్రో' కాకుండా హరీష్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్ సింగ్', సుజీత్ దర్శకత్వంలో 'ఓజీ', క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో 'హరిహర వీరమల్లు' సినిమాలు చేస్తున్నారు పవన్ కళ్యాణ్. ఆ సినిమా షూటింగులు శరవేగంగా జరుగుతున్నాయి.

# మంటపుట్టిస్తున్న గుంటూరు కారం

- **అడుగడుగునా అవాంతరాలతో గందరగోళం**

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న గుంటూరు కారం సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యి చాలా కాలం అయ్యింది. ప్రాజెక్ట్ ప్రకటించిన చాలా కాలానికి సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యింది. షూటింగ్ ప్రారంభం అయిన తర్వాత ఏదో ఒక సమస్య కారణంగా ఆగుతూ వచ్చింది.షూటింగ్ కి బ్రేక్ వచ్చిన ప్రతి సారి కూడా స్క్రిప్ట్ లో ఏదో ఒక మార్పును చేస్తున్నారంటూ వార్తలు వచ్చాయి. ఒక సారి మహేష్ సూచన మేరకు.. మరోసారి త్రివిక్రమ్ ఆలోచన అంటూ స్క్రిప్ట్ లో చాలా మార్పులు చేర్పులు అన్నట్లుగా ఆ మధ్య పదేపదే స్క్రిప్ట్ గురించి పుకార్లు షికార్లు చేశాయి. ఆ తర్వాత సంగీత దర్శకుడి గురించి పెద్ద ఎత్తున చర్చ జరిగింది. థమన్ విషయంలో మహేష్ బాబు సంతృప్తిగా లేదని... ఆయన కొత్త సంగీత దర్శకుడిని ట్రై చేయాలి అనుకుంటున్నాడు అంటూ వార్తలు వచ్చాయి. కానీ కొన్ని కారణాల వల్ల త్రివిక్రమ్ మాత్రం థమన్ ను వదిలేది లేదు అన్నాడట. మహేష్ బాబును ఒప్పించి మరీ థమన్ ను సంగీత దర్శకుడిగా కంటిన్యూ చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి.




# సూర్యతో బోయపాటి యాక్షన్ సినిమా

టాలీవుడ్ లో మాస్ యాక్షన్ డైరెక్టర్‌గా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న వ్యక్తి బోయపాటి శ్రీను. బాలయ్య కెరియర్ లో బ్లాక్ బస్టర్స్‌గా నిలిచిన సింహ లెజెండ్ అఖండ సినిమాలని సృష్టించాడు. అలాగే బన్నీకి సరైనోడు లాంటి పవర్ ఫుల్ యాక్షన్ హిట్ ఇచ్చాడు. ప్రస్తుతం రామ్ పోతినేని హీరోగా పాన్ ఇండియా సినిమాని బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా నడుస్తోంది. దసరాకి రిలీజ్ చేయాలనే లక్ష్యంగా సినిమాని సిద్ధం చేస్తున్నారు. ఈ మూవీలో రామ్ కి జోడీగా శ్రీలీల నటిస్తోంది. రామ్ కెరియర్ లోనే భారీ బ్జడెట్ తో ఈ మూవీ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. దీని తర్వాత నందమూరి బాలకృష్ణతోనే బోయపాటి నెక్ట్స్ ప్రాజెక్ట్ చేయనున్నారు. అఖండకి సీక్వెల్ గా ఈ మూవీ వచ్చే ఛాన్స్ ఉందని టాక్ నడుస్తోంది.పొలిటికల్ బ్యాక్ డ్రాప్ కథతో పూర్తిగా కొత్త మూవీ చేస్తాడనే మాట కూడా వినిపిస్తోంది. ఈ రెండింటిలో ఏది అనేది రామ్ మూవీ రిలీజ్ తర్వాత తెలిసే ఛాన్స్ ఉంది. ఇదిలా ఉంటే ఇప్పుడు బోయపాటిపై మరో ఇంటరెస్టింగ్ న్యూస్ తెరపైకి వచ్చింది. తమిళ్ స్టార్ హీరో సూర్యతో బోయపాటి శ్రీను పాన్ ఇండియా లెవల్ భారీ యాక్షన్ బ్యాక్ డ్రాప్ మూవీని చేయాలని అనుకుంటున్నారంట. దీనికోసం అదిరిపోయే కథ కూడా సిద్ధం చేసి సూర్యకి వినిపించడం జరిగిందనే ప్రచారం నడుస్తోంది. బాలయ్య సినిమా కంప్లీట్ అయ్యాక సూర్యతోనే సినిమా చేయాలని బోయపాటి ప్లాన్ చేసుకుంటున్నట్లు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. అయితే ఇది ఎంత వరకు వాస్తవం అనేది క్లారిటీ లేదు. ప్రస్తుతం సూర్య కోలీవుడ్ లో శివ దర్శకత్వంలో కంగువ పేరుతో పీరియాడిక్ జోనర్ లో వార్ బ్యాక్ డ్రాప్ మూవీ చేస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా సాగుతోంది. వచ్చే ఏడాది వేసవిలో ఈ చిత్రం రిలీజ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఇందులో దిశా పటాని హీరోయిన్ గా నటిస్తోంది. దీని తర్వాత బోయపాటి సినిమా ఏమైనా చేసే అవకాశాలు ఉన్నాయేమో చూడాలి.






# పాన్ ఇండియా స్టార్లతో పోలిస్తే...

**నా రెమ్యునరేషన్ కొంచెం తక్కువే**

**అసలు విషయం బయటపెట్టిన జనసేనాని**

సినీ రంగానికి సంబంధించి చాలా విషయాలు బయటకు రావు. అధికారిక సమాచారానికి అనధికారిక సమాచారానికి మధ్య అంతరం ఎక్కువగా ఉంటుంది. భారీ బడ్జెట్ సినిమాలు అని చెప్పినప్పటికీ.. అసలు బడ్జెట్ వేరుగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అదే సమయంలో కలెక్షన్ల ప్రచారంలోనూ ఇలాంటి పరిస్థితే ఉంటుంది. దీంతో.. ప్రముఖ హీరోహీరోయిన్లకు సంబంధించిన పారితోషికం ఎంత? అన్న విషయంపై స్పష్టత ఉండదు. దీనికి సంబంధించిన ఎలాంటి అధికారిక సమాచారం బయటకు రాదు. ఈ తీరుకు భిన్నంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మాత్రం కాస్తంత ఓపెన్ గా ఉంటారు. ఈ మధ్యన ఆయన మాట్లాడుతూ.. తనకు వచ్చే రెమ్యునరేషన్ గురించి చెప్పుకొచ్చారు. తనను ప్యాకేజీ స్టార్ అంటూ రాజకీయ ప్రత్యర్థులు చేసే ఆరోపణల నేపథ్యంలో వాటిని ఖండిస్తూ.. తాను ఒక రోజు షూటింగ్ చేస్తే రూ.2కోట్లు పారితోషికం ఇస్తారని పేర్కొన్నారు. ఒక సినిమాకు కనిష్ఠంగా 35 నుంచి 45 రోజులు పని చేశారనుకుంటే.. రూ.70-90కోట్ల మధ్య పవన్ పారితోషికం అన్న అంచనాలు వెలువడ్డాయి. తాజాగా వారాహి విజయయాత్ర నేపథ్యంలో ముమ్మడివరంలో నిర్వహించిన సభలో ఆయన నోట అనుకోకుండా వచ్చిన ఒక మాట ఆసక్తికరంగా మారింది. ప్రభాస్.. మహేశ్ బాబులు తనకంటే పెద్ద స్టార్లుగా పేర్కొన్నారు. వారిది పాన్ ఇండియా స్థాయిగా పేర్కొన్న పవన్.. జూనియర్ ఎన్టీఆర్.. రాంచరణ్ లది గ్లోబల్ స్థాయిగా పొగిడేశారు.ప్రపంచ వ్యాప్తంగా వారు తెలుసని..తాను మాత్రం గ్లోబల్ స్థాయిలో ఎవరికి తెలియదని చెప్పారు. తనకు ఇగోలు ఉండవన్న పవన్ మిగిలిన మాటలు బాగానే ఉన్నా.. ఒక్క మాటతోనే ఇబ్బందంతా. తన కంటే కూడా వారి పారితోషికాలు ఎక్కువన్న మాట ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే తన ఆదాయం గురించి.. పారితోషికం గురించి లెక్కలు చెప్పేసిన నేపథ్యంలో ప్రభాస్.. మహేశ్ బాబు.. జూనియర్ ఎన్టీఆర్.. రాంచరణ్ ల పారితోషికం ఎక్కువన్న విషయాన్ని పవన్ అధికారికంగా చెప్పేసినట్లే. పవన్ మాటల ప్రకారం చూస్తే.. ఈ అగ్ర హీరోల రెమ్యునరేషన్లు భారీగా ఉంటాయన్న విషయం స్పష్టమవుతుంది.

# ఇదే రామాయణమండీ..!

- **రామయణ్ లక్ష్మణపాత్రధారి మండిపాటు**

ఆదిపురుష్ సినిమా విడుదలై వారం రోజులు అవుతోంది. అయినా కూడా ఆ మూవీపై ట్రోల్స్ విమర్శలు తగ్గడంలేదు. అసలు ఈ మూవీ టీజర్ విడుదల చేసినప్పటి నుంచి విమర్శలు వస్తూనే ఉన్నాయి. కానీ సినిమా విడుదలయ్యాక మరింత ట్రోల్స్ ఎక్కువయ్యాయి. సినిమా అసలు రామాయణంలా లేదని కొందరు విమర్శిస్తుంటే డైలాగులు బాగాలేవని కొందరు రావణాసురుడి అవతారం సరిగా లేదని ఇలా ఒకటేంటి చాలా విమర్శలు ఉన్నాయి. తాజాగా సెలబ్రెటీలు సైతం ఈ మూవీపై విమర్శలు కురిపిస్తున్నారు. నిన్నటికి నిన్న ఇండియన్ సూపర్ హీరో శక్తిమాన్ నటుడు ముఖేష్ ఖన్నా విమర్శలు కురిపించగా తాజాగా ప్రముఖ టీవీ నటుడు సునీల్ లాహ్రీ కూడా ఆదిపురుష్ పై మండిపడ్డారు. టీవీలో ప్రసారమైన రామాయణంలో ఆయన లక్ష్మణుడి పాత్ర పోషించారు. ఈ క్రమంలో ఆదిపురుష్ మూవీని తెరకెక్కించిన విధానాన్ని ఆయన తప్పు పట్టారు.ముఖ్యంగా రావణాసురుడి పాత్రను డిజైన్ చేసిన విధానం అస్సలు బాలేదన్నారు. ఆదిపురుష్ లో రావణాసురుడి పాత్ర కమ్మరి పని చేస్తున్నట్లు చూపించడం గమనార్హం.ఈ విషయంపై ఆయన సీరియస్ అయ్యారు. అసలు తనకు ఈ సినిమా నచ్చలేదన్నారు. వీధుల్లో మాట్లాడుకునే మాటలను ఆంజనేయుడి పాత్రధారితో చెప్పించారన్నారు. ఒక సన్నివేశంలో రావణుడు ఇనుమును కొడుతున్నట్లుగా చూపించారని అది కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. రావణాసురుడు కమ్మరి పనులు చేసేవాడా? అలా అని ఎక్కడ రాసి ఉంది అని ఆయన ప్రశ్నించారు. అసలు ఆదిపురుష్ సినిమాని ఎవరి కోసం తీశారో అర్థం కావడం లేదని అర్థం లేకుండా తీశారని మండిపడ్డారు. రామాయణాన్ని వక్రీకరించేలా ఈ సినిమాని చిత్రీకరించారని ఆయన అన్నారు.



PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM